The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

సం॥ చందా రూ ౭-౦-౦
అర్థ ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౬

హైదరాబాదు, (దక్కన్.)
GOLKONDA PATRIKA
HYDERABAD, (Dn.) SATURDAY 3-12-32

ఒకవారము తరువాత ప్రాతప్రతికకోరినచో వెలకు పరిమితి లేదు.

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౪ అంగీరస సం॥ మార్గశిర శు॥ ౬ శనివారము ౩-౧౨-౧౯౩౨ ఫ॥ { సంచిక ౯౫

అస్పృశ్యతా నివారణము

గాంధీమహాత్ముని క్రొత్త సందేశము

„మీకు శాస్త్రములయందు నమ్మకమున్నదని మీరు చెప్పుదురు. శాస్త్రముల నిజార్థమేమో మాకు తెలియుట లేదు ఏలయనగా, శాస్త్రవిధు లనేకములను మీరు నిరంకుశముగా నిరసించుచున్నట్టుల మాకు గన్పట్టుచున్నది మీకు ప్రమాణమగు గీతయందు శాస్త్రములను గౌరవింప వలెనని విధించుచున్నది” అని అనేకులు నాకు వ్రాసినారు

గీతలోని ప్రధాన విషయమునకు విరుద్ధమగునది, ఎచ్చటముద్రితమై యున్నను, నాకుశాస్త్రముగాజాలదు ఈవిషయమునే నేను పూర్వసందేశమునందు దెలిపియున్నాను. మరియు దానినే చెప్పదలచి యున్నది పూర్వాచార పరాయణులగు నామిత్రులు అదరుకొనకుండు పక్షమున నాయర్థమును నేను విశదీకరింప గోరుదును సర్వసమ్మతములగు మూలధర్మములకు విరుద్ధమగు నదెయ్యదియైనను నాకుశాస్త్ర ప్రమాణము గాదు. శాస్త్రముల యుద్దేశ్యము అమూల ధర్మములను నిలువబెట్టుట యగునుగాని వాటస్థానమునే యాక్రమించుట గాజాలదు. నామతమున గీతయొక్కటి అన్నిటికిని సమానము ఎందుకనగా, అదిమూల ధర్మములకు విరుద్ధము గాకుండుటయేగాక, ఎన్నియుబ్బంది లుండినను వాటిని జవదాటకూడదనుటకు హేతువులను తెలుపుచున్నది సంస్కృత గ్రంథములనేకములు అందముగా ముద్రితములై చక్కగా బైండు చేయబడినవి యున్నవి ఈ గ్రంథములు ఒకదానికొకటి విరుద్ధములు, ఒక్కొక్క పండితుడు ఒక్కొక్కదానిని ప్రమాణముగ గ్రహించుచుండును. నేను చెప్పిన సదుపాయమే లేనిచో నాబోటి సామాన్య పురుషులు ఈ విరుద్ధ గ్రంథముల మధ్యత్రోవ తెలియక చిక్కుపడుదురు

ఇప్పుడనేకము లాగమములున్నవి వానిని పరీక్షించినచో ఒకదానికొకటి అవిఖండనములుగ నుండును. వాటిని ఒప్పుకొను దేశములయందు దప్పతక్కిన చోట్లలో వాటికి ప్రమాణత్వము లేకున్నది. ఈ పుస్తకములన్నియు హిందువులకు ప్రమాణములే యగుచో, ప్రతినిలి బాహ్యమగు కృత్యమునకును శాస్త్రప్రమాణము సులభము. పురాతనమగు మనుస్మృతియందైనను, సందిగ్ధ ప్రామాణ్యములగు శ్లోకములను నిరసింపని పక్షమున, గ్రంథమంతెల్ల యొకలను ప్రశంసింపబడిన యుక్తమైన ధర్మములనుకూడ పూర్వపక్షముచేయు భాగములుండ వలసివచ్చును. కొబట్టి భగవద్గీతయందు శాస్త్రపదమునకు గీతాబాహ్యములగు విధులు లేక గ్రంథము అనునర్థముచేయక, సజీవ ప్రమాణ నిర్దిష్ట సద్వృత్తి యను నర్థముచేసినాడను అశాస్త్ర పదమైనను గీతయం దొక్కచోటనే ప్రయుక్తమై యున్నది.

విమర్శకులవిధి తృప్తిపరుప జాలనని నే నెఱుగుదును. నేను శాస్త్రములయందు పాండిత్యము లేనివాఁడనగుటచే వ మ్మింపజాలను. అయినను శాస్త్రములన యాథార్థమేమో విచ రించి విమర్శకుల యాశ్చర్యమును తృప్తి పొందించ గలను.

దివ్యోపదేశము, అంతర్వాణియన నీ యర్థమేమి? ప్రతివాడును ఇట్టిదివ్యదృష్టి తనకు గలదని వాదించుచు తనయి ష్టమువచ్చినటుల వారికంటె భిన్నముగా ప్రవర్తించునేని మానవ జాతి ప్రపంచ సంగాని యేట్లుండును?" ఈ ప్రశ్ననుగూడ గట్టిపట్టుదలతో అడుగుచున్నారు

ఇది సరియైనప్రశ్న. ఆత్మరక్షణకు దివ్యోపాయములు లేనిచో, మనము గొప్పచిక్కుల పొందవలసి వచ్చును. ప్రతి వాడును తనకు దివ్యోపదేశము లభ్యమని వాదింపవచ్చునుగాని కొందరుమాత్రమే ఆవాదమును సమర్థించు కొనగల్గుదురు. దివ్యోపదేశము ననుసరించి లేదా అంతరాత్మప్రేరణచే ప్రవ ర్తించు చున్నానని అసత్యమును జెప్పువాడు, భూపతి యీ జాను పారముగ వర్తించు చున్నానని అసత్యము బల్కు వాని కన్న నెక్కువగ దుఃఖముల పాలగును. ద్వితీయునిజముబ యటపడినపుడు వానికి శరీరబాధమాత్రమే చిక్కు ప్రథముని విషయమునన్ దేహాత్మలు రెండును నశించును.

ఉదారులగు విమర్శకులు నన్ను మోసగానిగ నెంచుట లేదుకాని, నాప్రవర్తన నిద్రోద్రేకము మూలముగ నుండుననివా రియూహ. నేను లేనిదానిని ఉన్నటుల వాదించినప్పుడు భ్రమ మూలమైనను ఫలితమొకటియే. నాబోటి సామాన్యుడు మన స్స్వాస్థ్యమును కాపాడుకొనుటకు చాలా మెలకువ గలిగియుం డవలెను. భగవంతుడితరు లుపదేశించుటకు బూర్వమతడు ఆత్మాభిమానమును పూర్తిగా వదలుకొనవలయును. ఈవిష యము నింతటితో విరమించెదను. నావాదము అసాధారణ ముగాని అవ్యభిచారముగాని కాదు. భగవంతునికి సంకోచ మేమియులేక ఆత్మార్పణము చేయువారి జీవితములకు భగవం తుడే మార్గదర్శకుడగును. సర్వసంగ పరిత్యాగియనగా భగ వంతుని కాత్మార్పణము చేసినవాడు. అతని రూపముననే భగవంతుడు ప్రవృత్తి మార్గమును నడుపునని గీతలు జెప్పు చున్నవి.

అఖిలమాటయిది. ఎవరుగాని నావాదమునకై చింతింప వలసినపనిలేదు. నేను ప్రజలకు చేయుమని చెప్పిన దానినంత యు హేతువులచే సమర్థింపవచ్చును. నేనలౌకికమును ద్వేషిం చినను అస్పృశ్యత నిర్మూలనయను ఈవిషయము దివ్యోపదేశ లబ్ధమా కాదా యనువిచారము నాప్రియతమ మిత్రులనుగూడ బాధింపనక్కరలేదు. వారీవిషయమున నాయందలి ప్రేమచే ద్విగుణీకృతోత్సాహులై పనిచేయగలరు. ఒకమూర్ఖుడు కొం డిపట్టుదలను ఎవరిమాటను వినకుండ పూనుటయేనో నేను మరల నిరశనదీక్షను బూనుటగూడ నట్టిదేయని కనుగొనబడి ననుగూడ లోకమునకట్టి నష్టముగలుగదు. నాయందు ప్రేమ లేనివారికిని యిందువలన నెట్టిచింతయును గలుగదు. నేను మరల నిరశనదీక్షను బూనుటను గూర్చియు భగవత్ప్రేరణను గూర్చియును నిరంతరము వ్రాయుచుండుటవలన ప్రజలు తా ముచేయవలసిన ఘన కార్యము నందు తమమనసులను పూర్తి గా లగ్నముచేయుట కభ్యంతరము కలుగుచుండును. గాన నీవిషయమింతటితో విరమించుచున్నాను.

విల్లిపార్లి బొంబాయిలో నొకపేట. అందు నివసించువా రిలో సంపన్నులగు హిందువులుగలరు. మొత్తము ఆపేటలో ౧౨౦౦ బంగళాలు లేక భవనములు గలవు. నగరప్రభుత్వము వారికి ౩౦౦౦౦ రూపాయల రాబడి వచ్చును. అందులో ౩౧౦౦౦ రూపాయలు పా. సుస్వరక్షణార్థము వ్యయముచేయ బడుచున్నవి. పాకీవాండ్రు వాసముచేయుభాగములకు వీధు లులేక రోడ్డులేవు; నివసతులులేవు, ఆరోగ్యానుకూల పరిస్థి తులేవు. నేల పల్లపుప్రదేశమందున్నది. వారిగుడిసెలు మం దెప్పుడో పరిశుద్ధికర్మకై వాడి పగిలిపోయినడబ్బా రేకులతో కట్టినవి. వీధులలో దీపములులేవు. నగరములోని చెత్తయంత యు గుడిసెలకు సమీపభాగముననె నిలువచేయబడుచుండును. అందువలన గుడిసెలవారికి దుర్గంధము శాశ్వతముగా కొట్టు చుండును. ఈచెత్తకు సమీపమున మలమును నిలువచేయు చున్నారు. దీనికి దగ్గఱ మునిసిపాలిటీ బళ్లను కడుగుటకు కొళా యి యొకటి కలదు. ఓవర్సీరుగారికి దయగల్గినచో పాకీవాండ్ర ను కొళాయినుండి నీరుతీసికొని పోనిచ్చును. అవతలిప్రక్కన అశుద్ధమునింపినబొక్కెనలను గోనిపోవుబండ్లు నడుపలుదీరి యుండును. ఇట్టి యావరణములో పాకీవారు తమజీవితమును గడుపవలసియుండును. ఈ యావరణముచుట్టును పొలము లున్నవి. ఈపొలములలో ఎప్పుడును నీరునిలిచియుండును. ఇందువలన అవిదోమలకును తేళ్లకును పాములకును నెలవులన్న ఆకరములై యుండును. ఇట్టిచోట ముప్పదియొక్క కుటుంబ ములు వసించుచున్నవి. ఆకుటుంబములన్నిటిలోనుగల ౫౫ మంది పురుషులు ౨౫ మంది స్త్రీలు ౧౮ మంది బాలురు ను ౧౫ మంది బాలికలునుగలరు

ఈ గెంగా మందిలో ౯ కొలుతనమాత్రము వారియ నుచభువను తెలియును. అదియుక్తమేను. మిగతవారు నిర క్షరకుక్షులు, ఈపేటలో నుండువారు వీరికిగురించి అనుకొను చోప్వదికి పరుదీపము మొదలగు నాగరిక జీవితముఖ్య వసతు లుగల తావులను కల్పించుటకు పనుపులుగాక పోతేను ఇచ టసనాతనులకును సంస్కర్తలకునుకూడ కావలసినంత పని యున్నది. విల్లిపార్లి మునిసిపాలిటీ వారికి ఆదాయము తక్కు వయ్యను సమాధానము పరిపోను వారికివచ్చు ౭౦౦౦౦ రూ పాయల యాదాయములో ౩౧౦౦౦ రూపాయలు పరిశుద్ధి కైకెచ్చింప బడుచున్నదను సమాధానము సరియైనదికాదు

విల్లిపార్లిలో నుండువారు అనేకులు సంపన్నులని నాకు తెలియును పాకీవాండ్రు సంఘమున కింతయో ఉప యోగించువారు. వారికై సంపన్నులు ప్రత్యేకముగ పన్ను లను గట్టవచ్చును. అయితే అందువల్ల యెక్కువ యభివృద్ధి కలుగజాలదు పట్టుదలతో తగినంతధనము వసూలుచేసి పాకీ వాండ్రకు అనుకూల స్థలములు మొదలగు వసతులను గల్పిం చుట హిందువుల ప్రథమ కృత్యము. ఇదియైనను తనతోడి మానవులకు చేయవలసిన చిన్న సాహాయ్యమును అశ్రద్ధతో జేయుట తప్ప మరి హెచ్చుకాదు వారింతవరకు చేసి తరు వాత మునిసిపాలిటీవారిని కూడ అడిగి పాకీవాండ్రు అంత కంటె ఎక్కువ సుఖముగా నుండగలుటకు అవసరమగు ధన భారమును ప్రతిసంవత్సరమును వహింపమని కోరవలెను.

యావదస్పృశ్యతా ప్రతిఘటక సంఘమునకు కార్యదర్శియై విసుగులేక పనిచేయుచున్న శ్రీయుత ఏ వి. థక్కరుగారును సంఘము తరపున తానొనర్చిన సంచార ములో పరీక్షించిన పాకీవాండ్ర నివాసములు గూడ యిట్లే యున్నవని చెప్పుచున్నారు బీహారులో పాట్నాకు ... మున దానపూరు మొదలగు స్థలములలో పాకీవారి వా... ముల పరిస్థితి హృదయ విదారకముగ నున్నట్లు వారు చెప్పు చున్నారు

శాస్త్రములలో యేమున్నది యేమి లేదు అని నిష్ఫల వాక్కలహములతో కాలము వ్యర్థము జేయక, మనలో ప్రతియొక్కడును అస్పృశ్యులనబడువారి వసతులను ఏర్పా టించుటకు బద్ధకంకణులగుచో ఎంత బాగుండును? ఇందుకొరకెం త పనిచేయవలసినది యున్నది నాకు లేఖలవ్రాసిన శాస్త్ర నిష్ణాతలు గూడ హరిజనుల యంత్యావస్థ విషయమై పోగొట్టు విషయమున తామెవ్వరికి లోంగువారము కామని నాకు వచ్చి చెప్పవారు

—

అటావా కమిటీ నివేదిక

—

అటావా కమిటీ రిపోర్టులో చేవ్రాలు చేసినవారిలో అనేక సంఖ్యాకులు యున్నైటెడు కింగ్డమువారిచ్చు లాభము లను నిరాకరించినచో ఇండియా అమ్ముకొనవలసిన వస్తువు లలో చాలా వాటిని అమ్ముటకు అవకాశము పోవునదియు ఇతరదేశము లిప్పుడవలంబించుచున్న రక్షణ సుంకముల వెళుతి జాపై అదేశములలో అమ్మకమవ్వనను నాశ కలుగదనియు చెప్పుచున్నారు

అల్ప సంఖ్యాకులు సాక్ష్యము నిచ్చినవారందరు అటా వా యొడంబడిక నొప్పుకొనకూడదనియే సూచించిరనియు సాక్ష్యముల నన్నింటిని జూచినను ఒడంబడిక నొప్పుకొనుట కింగులో అధారము దొరకదనియు అందువల్ల అసెంబ్లీవారు ఒడంబడిక నామోదించుటకు ముందుగా ఇంకా పూర్తిగా విచారింపవలెననియు సూచించుచున్నారు.

—

కింగ్స్లీ హాలులో యిండియాను గూర్చి సభ

—

లియొనార్డు మేటర్సుగారి హెచ్చరిక

విల్లన్సను కన్య గాంధిగారిని వదలవలెననుట

—

లండను నవంబరు, ౨౩

"ఇండియాలో యిప్పుడు జరుగుచున్న కృత్యముల విషయమున యిచటి ప్రజాభిప్రాయమును మనము పురికొల్ప నిచో, ఏమినష్టము సంభవించినను మనమే జవాబు దారి వహింపవలసి యుండును"

ఒకర్ నేషన్యయులు పోరుగాగా శాసనోల్లంఘనమున కైన శిక్షలిప్పుడు లగ్గినవని సూచించుచున్నారు. తెలిగేసను వారు ఇందుకు కారణమును కనుగొనినారు

ఇండియాలో ఇపుడు అరెస్టు చేయు పద్ధతిపో యి కొట్టిపద్ధతుల అవలంబింపబడుచున్నది.

అని కింగ్స్లీ హాలులో యిండియాను గురించి జరిగిన సభలో ఇండియా లీగు తెలిగేషను సభ్యులలో నొకరగు మేటర్సుగారు చెప్పిరి

సభలో ఉపన్యాసవేదికపై గాంధీ టోపీలున్న, కాం గ్రెసు పతాక మొకటియు నెలయుచుండెను బెర్ట్రాండు రస్సెలుగారు అధ్యక్షత వహించిరి ఉపన్యాసకులలో సర్దా రు, తారాసింగుగారొకరు

రస్సెలుగా రుపన్యసించుచు ఇండియా ప్రభుత్వమువా రు అనుసరించు విధానము పెగటుపుట్టించునది గనుక తానం దుకు ప్రతికూలుడనియు, యిండియాకు కోరినంత స్వాతంత్ర్య ము నివ్వవలెననియు చెప్పెను

విల్కిన్సనమ్మ గారుకి గాంధిగారిని వదలుట మొద టి కర్తవ్యమని చెప్పెను

—

ఆకలివారు వాషింగ్టనుచేరుట

—

వేలకొలది చేరగలరు

—

వాషింగ్టను; నవంబరు, ౨౯:—

అమెరికా దేశమునందన్ని మూలలనుండి ఆకలి గొన్నామని ౮౦౦ మంది చిన్న చిన్న గుంపులు గా వాషింగ్టనుకు గలభాచేయుటకై బయలుదేరి నారు. కాంగ్రేసు డిసెంబరు ౫వ తేది ప్రారంభిం పబడునని యిప్పుడే ప్రయాణమగుచున్నారు. ఇటువంటివారు అనేకశతకములవారు వేలకొలదిగ నున్నారు. వారిలో కొందరు కృషీవలులు వీరి యుద్ధమునందును మరికొందరు మాసవతను గోరుచున్నారు అప్లేపన్నులను, శిస్తులు కూడ నిలుపుటకు కోరుచున్నారు. మరికొందరు బోసు సేనకు చెందినవారు ఇంకాకొందరు నిరుద్యోగ సైనికకమ్యూనిస్టులు. (రూటరు సర్వీసు.)

—

సవరణ

—

శ్రీసీతారామాంజనేయ హిందూవర్తక గ్రంథాలయము

౧౫ ద్రై ౧౩౪౨ ఫసలీ శనివారము రోజున ప్రచురింపబడిన గోల్కొండ పత్రికయందు ౮ పేజీ మొదటికాలములో "నిలయమునకు మా సాదాయము రు ౭౦/-" లకు బదులు "రు౨౦/ యిరువై రూపాయాలు" అని పాఠకులు తెలిసి కొనదగుగాక.

ఇట్లు:
సెక్రటరీ

సాహసకృత్యము

—

పోలీసులను తప్పించుకొని పోవుట

లక్ష్మీకాంతము అనునతడు డెయిలీయ క్స్ప్రసు అను వార్తాపత్రికను ప్రొప్రైటరునని చెప్పు కొని దొంగచేవ్రాలతో నుండి... దారులనుండి సెక్యూరిటీలను గొనినందుకై అరెస్టుచేయబడి మదరాసు హైకోర్టులో గత సెప్టెంబరు నెలలో విచారింపబడినదియు విచారణ ముగియులోగానే పారిపోయినదియు తర్వాత ఒక వెస్తవాని గుడిశ లో చిక్కినదియు ఇంతకు ముందు జరిగిన విషయములు.

ఇప్పుడు మళ్లీఅతనిని మదరాసు పెనిటెన్షి యరీనుండి రాజమహేంద్రవరపు సెంట్రలుజేలుకు తెచ్చుచుండగా పోలీసువారిని తప్పించుకొని పారి పోయినాడని తెలియుచున్నది

—

రైలు ప్రమాదము

—

నవంబరు ౨౨ వ తేది ఉదయమున మహ బూబనగరు నుండి హైదరాబాదుకు వచ్చు రైలు ఫలక్నుమా స్టేషనులో నిలిచినప్పుడు ఒక ప్రయాణీకు డు మండుచున్న అగ్గిపెట్టె నొకదానినిజారవిడి దా నిని చల్లార్చెను. దిగబోవునప్పుడు బండికద లినందున నాతడు ... పడి గాయములనొం దెను.

—

రాజారావు రాంభాపస్టేటు అప్పీలు

—

మూడవ రాజారావు రాంభాగారి చిన్నకూ తురగు తారాబాయిరాణి క్రౌన గ్రాంటుశాఖ కు జేరిన నాజిముగారిచ్చిన తీర్పుపై అప్పీలుచేసె ను. యక్జెక్యూటివు కౌన్సిలుతరపున నవాబు మి ర్యాయాజంగ్ బహాదరు నవాబు అఖిల్ యార్ జంగ్ బహాదరుగార్లు పెటిషనను త్రోసివేసిరి.

—

ఇండియా ప్రభుత్వము వారు ఆఫ్రికానుండి వచ్చు ఉప్పు పై పన్ను హెచ్చించు విషయమై విచారము కల్పుటకు ఏరా టు గావించినారు

వివిధవార్తలు

బాలోదుగారు కామన్సుసభలో ఒక ప్రశ్నకుత్తరమిచ్చుచు ఇండియాకును ఇంగ్లండుకును టెలిఫోను సంబంధము ౧౯౩౩వ సంవత్సరముయొక్క మొదటిభాగమందు అమలులోనికి రావచ్చునని తెలిసినది

——

ఇంగ్లండులో కూలీలబోర్డువారు డిసెంబరు ౩౧వ తేదినుంచి ౧౦కి ౧౦ వంతున కూలీలను తగ్గించుటకు నిర్ణయించుటచే క్రిస్మసులో పెద్దరైల్వేసమ్మె జరుగవచ్చునని కొందరనుచున్నారు. ౨౧వ తేది నాడు కూలివాండ్రు నూటికెక్కువసభలను జరిపి తక్కువకూలీలకు ఒప్పుకొనకూడదని నిర్ణయించిరి. ౬౦౦ మంది రైల్వేపనివాండ్రు డిసెంబరు ౯వ తేదినాడు సమ్మెకట్ట నిర్ణయించుకొన్నారు ప్రభుత్వమడ్డుపడనిచో ఇట్టినిర్ణయములు ఇంగ్లండులో అంతటను జరుగును.

——

బీగంషా నవాజుగారు "అధమపక్షములోధియను కమిటీవారు శిఫారసు చేసినంతమాత్రమైనను ఓటింగు హక్కులేనిచో భారతీయస్త్రీలు ఒప్పుకొనరు" అని లండను టైమ్సుపత్రిక కొచ్చిన యొక ప్రకటనలో చెప్పిరి.

——

కలకత్తాగుండా సింగపూరుకు బ్రిటిషు విమానపుటపా పోవుటకు చేయవలసిన ఏర్పాటులగూర్చి ఆలోచనలు చురుకుగా జరుగుచున్నవనిరి

——

౧౭౨ టన్నుల జర్మనులయోడ యొకటి సముద్రములో మునిగినతావును కనుగొనుటకై విమానములు వెదకగా, ఉత్తరస్సానుకు నైఋతిదిక్కున చమురు తేలుచుండిన సీటిభాగము కనబడెను. ఇచ్చట ఉపద్రవము జరిగెననియు, పెద్దతుపానుచే పడవమునిగి కెప్టెన్ను మరినలుగురున్ను మునిగిపోయిరనియు తెలిసినది

——

వాణిజ్యవిషయమై బ్రిటిషువారు ఆఫ్గాంస్తాను ప్రభుత్వమువారితో సంధి కుదుర్చుకొనుటకొరకు రాయబారమునంపిరి ఆవిషయమయ్యే బ్రిటిషువారికి జవాబిచ్చుటకు ప్రత్యేక రాయబారమును పంపక బ్రిటనులోనేయుండు నియుక్తరాయబారి రాయబారమునకు అధికారమునిచ్చుటకు ఆఫ్గాంస్తాను ప్రభుత్వమువారు నిర్ణయించుకొనియుండిరి. ఇప్పుడుమళ్లీ ప్రత్యేకరాయబారము పంపువిషయమై అఫ్గాంస్తాను ప్రభుత్వమువారాలోచించుచున్నారని డిసెంబరు ౩వ తేదినాటి ఫ్రీప్రెస్సుమైలు సర్వీసువార్త తెల్పుచున్నది

——

ఫ్రాంసుకును రష్యాకును, పరస్పర మెదిరించకూడదను విషయమును గురించి ఒడంబడిక కుదిరినది ౨౯వ తేది మంగళవారము చేవ్రాలు చేయబడును.

——

చక్రవర్తిగారి పండుగలో యిచ్చుబహు[illegible]చిన పోలీసులకె పాతునందు[illegible] మదరాసుగవర్నరుగారు, సర్ జార్జిస్టాన్లీగారు, ఎవరి మాటలకును పోలీసులు చలింపక పనిచేసినందులకు ప్రశంసించిరి.

——

హెడ్జాజు యెమెనురాజ్యములకు మధ్య శత్రురక్షకముగా నిలిచిన అసీరురాజ్యమందు ఐబిన్ సౌదుగారి పాలనకు ప్రతికూలముగా ఒకవిప్లవము రేగినది. ఈవిప్లవము వ్యాప్తి జెందుచున్నదనియు నెజదు రాజ్యమునందు వాహాబీలుకూడ యిందులో చేరునటులున్నారనియు తెలుపబడుచున్నది ఈవిప్లవమును హెడ్జాజురాజగు సౌదుగారు ఒకకొత్తచట్టమునుపయోగించియు, సేనలసహాయమును వాడియు అణచినారని తెలియుచున్నది.

——

డిసెంబరు నెలలలో రాజప్రతినిధిగారు జయపూరు, ఆజ్మీరు, ఉదయపూరు, ఇందూరుసంస్థానములకు పోయెదరు

——

బెల్జియము, హాలెండు, లక్సుంబర్గు, డెన్మార్కు, నార్వే, స్వీడను:—వీటిప్రతినిధులు ఈసారివారములో శుక్రశనివారములయందు హేగునగరమున సభజేసెదరు. ఈసభలో ప్రపంచార్థికమహాసభకు పూర్వరంగభూతమగు విచారము చేసెదరు

——

జాగీరుల దాయాధికార పద్ధతి

రావు రాంభాయు స్టేటు వ్యవహారము

న్యాయాధిపతుల తీర్పు

రావు రాంభా యస్టేటు వ్యవహారములో యగ్జిక్యూటివ్ కౌన్సిలు తరపున తారాబాయి యొక్క పునర్విమర్శన ప్రార్థనను నిరాకరించుచు, జ్యేష్ఠ పక్ష్యుడగు అకీల్ జంగు బహదరు నవాబుగారును, ప్రధాన న్యాయాధిపుడగు మిర్జా యారంగు బహదరు నవాబుగారును వ్రాసిన పరిష్కారమందలి ముఖ్యవిషయములను ముఖ్యభాగములును ఈక్రింద పొందుపరుపబడి యున్నవి

,, మేము రెండుపక్షములవారి వాదములను మెలకువతో ఆలకించినాము, హిందు ధర్మమునకు మనుస్మృతి మూలము. క్రీస్తువునకు పూర్వము ౨౦౦ సంవత్సరము మనుకాలమని చెప్పుదురు హిందువులనేకులు ఈస్మృతిని భగవద్వచనముగ భావింతురు. మాకు మనుస్మృతినుండి కొన్ని భాగములు తర్జుమా చేసి చూపినారు వానిబట్టిచూచినచో దాయాధికార వ్యవహారమునందు వివాహితా వివాహితత్వ భేదముల కు చోటు గన్పట్టలేదు మనువు తరువాత రెండవదియగు హిందు ధర్మశాస్త్రము యాజ్ఞవల్క్య స్మృతి దానికాలము క్రీస్తువునకు తరువాతి ౩౫౦ వ సంవత్సరమని చెప్పుదురు దీనిలో కూడ దాయాధికార సందర్భమున వివాహితా వివాహిత భేదము పాటింపబడలేదు దీనితరువాత ౧౧౫౦ వ సంవత్సరమునందుండిన విజ్ఞానేశ్వరుడను గొప్ప ధర్మశాస్త్ర కర్త యాజ్ఞవల్క్య స్మృతికి వ్యాఖ్యానమును రచించెను ఈ వ్యాఖ్యానముపేరు మితాక్షరి ఈవ్యాఖ్యాత వివాహితా వివాహిత పుత్రికలలో వివాహితకు దాయాధికారమును సూచించెను ఈమితాక్షరిని అనేకులు హిందువు లనుసరింపసాగిరి బ్రిటిషు యిండియాలోని దేశములన్నియు యీవిషయమున ఏకమతులై యున్నవి. దాక్షిణాత్యులగు హిందువులందరును మితాక్షరిని గ్రహింతురు మితాక్షరికే హిందు పండిత వ్యాఖ్యానములు బయలుదేరెను. మితాక్షరీ వ్యాఖ్యాతలలో భిన్నాభిప్రాయములు పొడమెను. మితాక్షరిలో కొన్ని నిబంధనలను మాత్రమే ఒప్పుకొన్నారు / క మతమువారైరి. బొంబాయి రాజధానిలో తూర్పుభాగమందు నీలకంఠ భట్టవ్యాఖ్యాతము ను మితాక్షరిని గ్రహింతురు ఈవ్యాఖ్యానము ౧౬౦౦ నాటిది. దానిపేరు మయూఖ వ్యాఖ్యానము ప్రస్తుత వ్యవహారమందున్నవారు మయూఖ మతపువారని తెలుపబడినది. మొదటి పరిష్కారమందు మేము ,,ప్రస్తుత వ్యవహారము యొక్క యిరుపక్షములవారికి సమ్మతమగు ధర్మశాస్త్రము ననుసరించి, వివాహితావివాహిత పుత్రికలలో యవివాహితకే ఉత్తరాధికారము గలదనుటకు సందేహము లేదని వ్రాసియున్నాము. ఇపుడును మాయభిప్రాయమదియే, ఈవ్యవహారము జాగీరు కాని యస్టేటును సంబంధించినదై సివిలుకోర్టులేని కేదెబడియుండును అప్పుడుమేము ఈధర్మశాస్త్రము ననుసరించి పరిష్కరించియుండెడివారము బొంబాయిరాజధానియందు ఈమధ్యలోనున్న మితాక్షరి నీలకంఠకృతమయూఖ వ్యాఖ్యానబద్ధమైనదో అట్టి ప్రస్తుతమగు హిందూత్తరాధికార వ్యవహారమందు మహాఘనతవహించిన దయామయులు నిర్ణయించిన మూలధర్మములనను, హద్దులను మితాక్షరిని సమన్వయింపవలయును మందునేకసర్వ్యాయములు తెలిపినటుల జాగీరుసొంతసొత్తు గాదు ఈసామాన్యధర్మమును జ్ఞప్తియందుంచుకొని హిందూజాగీర్దారుని సంతానము యొక్క వివాహితావివాహితత్వములు జాగీరులనిచ్చుటచే నెరవేరదగిన యుద్దేశ్యమును ఎంతవరకు బాధించునో పరిశీలింపవలెను మితాక్షరధర్మశాస్త్రముచేయు వివాహితావివాహితత్వభేదము దానికి విరుద్ధమగుచో అశాస్త్రనిర్ణీతభేదమును పాటింపవలసినవిధిలేదు జాగీరుదారుడు వారిసంతతికిని జీవనోపాయము నేర్పరచుట జాగీరులనిచ్చుట కుద్దేశ్యమని పలుమారులు తెలుపబడినది. అవివాహితయగు మహిత వివాహిత కేమియు లేకుండజేయవలెనను పరిష్కారమును మేముచేసినచో ఈక్రిందిఫలిత మేర్పడవచ్చును. జాగీర్దారుని మరణకాలమపుడు అవివాహితయగు కనిష్ఠపుత్రిక జాగీర్దారుని ప్రతినిధియగును. ఇతరపుత్రికలను సంతానమునకును ఏమియు యుండదు ఈఫలితము జాగీరునిచ్చుయుద్దేశ్యమునకు విరుద్ధము లేదా, ఒకసోదరుని తక్కినసహోదరులకు భాగములేకుండజేయుటకు తండ్రిమరణించువరకు కావలెనని పెండ్లిచేసికొనకయుండి తరువాత పెండ్లి జేసికొనవచ్చును. ఇదియేయీవ్యవహారమందు దైవికముగా సంభవించినది. తండ్రి మరణించుసమయమున పెండ్లికాకయుండినపొడుగు యిపుడు వివాహితయైయున్నది ఈవిషయము లన్నింటిని గ్రహించినచో, జీవనోపాయమును కల్పించుటలోగల ముఖ్యోద్దేశము— సంతానమునకు జీవనమార్గము కల్పించుట నష్టమగును. మరియు కనిష్ఠసంతానము జ్యేష్ఠసంతానమును తొలగించుట జాగీరుదారుల యుత్తరాధికారపద్ధతికి స్పష్టముగా విరుద్ధము. జ్యేష్ఠసంతానమునకే స్వామ్యాధికారముగలదు. అందువల్ల జాగీరువిచారణయంతయు, సాధ్యమైనంతవరకు జ్యేష్ఠసంతానము ద్వారానే జరుపవలెను. ఇదియే జాగీరుల యుత్తరాధికారపద్ధతిగ గన్పించుచున్నది. మా మొదటిపరిష్కారమునకు యివియే ముఖ్యాధారములు''

తరువాత న్యాయమూర్తులు మితాక్షరిననుసరించుట వలన సంభవించుచిక్కులను కొన్నింటిని వివరించిరి. మితాక్షరిలో వివాహితావివాహితలలో అవివాహితకు ఉత్తరాధికారమునిచ్చిన శ్లోకము కొంటనే దరిద్రురాలను కూతురికి సంపన్నురాలికంటె ముందధికారముగలదని తెలుపబడియున్నది, దరిద్రసంపన్నతావిషయమున బ్రిటిషుయిండియాలో అభిప్రాయభేదముగలదు, అవివాహిత సంపన్నురాలగుచో ఆమెకు భాగము రాదు, ఇవన్నియు క్లిష్టసమస్యలు.

పరిష్కారమును ముగించుచు న్యాయమూర్తులిట్లు వ్రాసిరి. , జాగీరులవిషయము సంబంధించినంతవరకు మహాఘనత కెందినప్రభువుగారికి మేము ముందిచ్చినసలహానే యిచ్చెదము దానినిగూర్చి పునఃపరీక్ష చేయుటకు మాకు హేతువుకన్పడదు.

స్థానిక వార్తలు

హైదరాబాదు శాసనసభా సమావేశము

బుధవారము ౨౩ వ తేదినాడు హైదరాబాదు శాసనసభ ౨ గంటలకు సమావేశమయ్యెను. మొత్తముమీద అందరు సభ్యులును వచ్చియుండిరి. శిశు క్షేమమును గురించి విచారముజరిగెను. అంతమున ఒకనివేదిక యేర్పరచిరి. దానికందరు సమ్మతించిరి కొంతకాలముక్రిందట ఈ సమస్య విచారణను నవాబు హసీముయార్జంగుగారు ప్రతిపాదించి యుండిరట.

శ్రీ॥ శ్రీ॥ మోహన్లాలుగారికి సానుభూతి

శనివారము ౨౬ వ తేదినాడు వివేకవర్ధిని నాటకశాలలో నవాబు మీర్జాయార్జంగుగారి యధ్యక్షతను శ్రీ॥ శ్రీ॥ రాజాబహద్దూరు జగ్ మోహన్లాలుగారికి సానుభూతిదెల్పుటకై సభజరిగెను వామన్ నాయకుగారును హైకోర్టుప్యూస్నిజడ్జిగారును, యితరులును మోహన్లాలుగారిని ప్రశంసించిరి సానుభూతిదెల్పు తీర్మానమును చేసిరి.

శ్రీమతి అట్లూరి వెంకటసీతమ్మగారు

కృష్ణాజిల్లాలోని అంగలూరునకు జెందిన శ్రీమతి అట్లూరి వెంకటసీతమ్మగారు గద్వాలసంస్థానములో జరిగిన పండిత సభాసందర్భమున యిచటికి వచ్చియుండి రెసిడెన్సీ బాలికల యున్నతవిద్యాలయమును దర్శించి విద్యార్థినులకు మంచిసలహాలనిచ్చిరి.

మహమ్మదు జన్మదినోత్సవము

శనివారము ౨౬ వ తేదినాడు సికింద్రాబాదు కెర్బలమైదానమందు మహమ్మదు జన్మదినోత్సవము అద్భుతముగా జరిగెను స్థలము పతాకములతోను రంగులదీపములతోను ఆకర్షకమైయుండెను పెద్దగావిన బడుటకు తగుఏర్పాట్లు చేయబడెను సుమారు ౧౫ వేలమంది ముసల్మానులు వచ్చియుండిరి

మ॥ ఘ॥ వ॥ నిజాముగారు ఏ ఆటోపమున్నులేక సామాన్యులతో పాటు కూర్చుండిరి. మహమ్మదుయొక్క జీవితమునుగురించియు, బోధలగురించియు ప్రచారమునుగురించియు మౌలానాలు ఉపన్యసించిరి. సభ ౭-౧౫గంటలకు ప్రారంభమైనది ౯ గంటలకు ముగిసెను.

ఆర్యసమాజము సెక్రెటరీగారు మాకిట్లు తెలుపుచున్నారు:— ప్లేగువలనచచ్చిన శవములను బంధువులుండియు ఎత్తకపోయినను లేక చచ్చినవారికి దహనసంస్కారములు చేయుటకు ఆర్యసమాజమువారిపక్షమున వారికి పోటూరునసహాయముతో దహనసంస్కారములు గావింపబడుటకు పూర్తిచిరునామాతో చెప్పిపోను నం ౧౬౮తో మాట్లాడిన ఏర్పాటుచేయబడిదును.

ఈవిషయము కొత్వాలి మునిసిపాలిటి అడ్మినిస్ట్రేషను దవాఖానాకు కూడ తెలుపబడినది.

ఇట్లు
చందూలాల్
సెక్రెటరీ ఆర్యసమాజము
హైదరాబాదు

ప్రకటన

౧౩౪౨ వ ఫసలీ దై ౨౨ వ తేది (౨౬-౧౧-౩౨) నుంచి సి బాలెటోగారు రూటర్సులిమిటెడు వారియొక్కయు అసోసియేటెడు ప్రెస్ ఆఫ్ యిండియావారియొక్కయు స్థానిక కార్యాలయమందు ఫెర్నాండిసుగారి స్థానమున పనిచేయుదురు

ప్రత్యేక సైనిక ప్లేగునివేదిక

ఈక్రింద యిచ్చియున్న సంఖ్యలు ప్లేగుప్రారంభమైనది మొదలుకొని నగరము, చాదర్ఘాటు పరిసరగ్రామములు రెసిడెన్సీ, సైనికనివేశములు సంస్థానవారి ఆరోగ్యశిబిరములు మొదలగుచోట్లలో— ఆయాతేదులయర్ధరాత్రివరకు ప్లేగుతగిలినవారియొక్కయు ప్లేగువల్ల చచ్చినవారియొక్కయు మొత్తములను తెలుపును

తేది	ప్లేగుతగిలినవారు	ప్లేగువలన చచ్చినవారు
౩౦-౧౧-౧౯౩౨	౨౮౧	౨౨౮
౧-౧౨-౧౯౩౨	౩౮౬	౨౨౫

ప్లేగు ప్రారంభించినది మొదలు డిసెంబరు ౧ ఆసుపత్రిలో నుండినవారు ౩౦ శిక్షింపబడినవారు ౬౪,౩౩౫ పొగవేయబడిన యిండ్లయొక్కయు మార్గ్యములను తీసివేసి పరిశుద్ధిచేయబడిన యిండ్లయొక్కయు మొత్తము ౨౩౩౫ సర్కారువారి యారోగ్య శిబిరములలో నున్నవారిసంఖ్య ౧౧౦౦౦.

మ॥ ఘ॥ వ॥ నిజామురాష్ట్రమున వరిపైరు

౧౩౪౧-౪౨ ఫసలీకి మొదటివిజ్ఞాపిక

(౧౯౩౦-౩౧ సంవత్సరముతో అంత్యమగు ౫ సంవత్సరములకు సరాసరి లెక్కజూచిన, రాష్ట్రమందు వరిపైరువేయబడుభూమి మొత్తముమీద యిండియాలో వరిపైరు వరివేయబడు భూమిలో ౧౦౦ కి ఒక్కభాగముగనుండును.)

ఈ విజ్ఞాపిక మొదటిది ఇందు అబీకరిపైరు విషయము మాత్రమే యున్నది వచ్చినలెక్క ననుబట్టి మాదిన సోపోయిన సంవత్సరము వరిపైరు వేయబడిన ౬౧౩, ౬౩౦ ఎకరముల భూమి యీసంవత్సరము ౬౧౬౫౦౦ ఎకరములైనదని తెలియును

అబీవిత్తుట సరియైనఅదనులో అనుకూలపరిస్థితులలో ప్రారంభింపబడెను మరఠ్వాడాలో మంచివర్షములను తెలింగానాలో కావలసినంతవర్షములునుకురిసెను కాబట్టి దేమరఠ్వాడాలో పైరు కొంచెము హెచ్చినది తెలంగానాలో కొంచెము తగ్గినది. పైరు మంచిస్థితిలోనేయున్నది. తెలంగానాలో కొన్నిచోట్ల యింకొకొంచెము యెక్కువవర్షము కావలసియున్నది, కలుపు, నాటు, జరుగుచున్నవి.

గోలకొండ పత్రిక

—శ్రీ అంగీరసనామ సం॥ మార్గశిర శు॥ ౭

శనివారము

పాలేరు ప్రాజెక్టు రైతుసంఘము

సురిదెవపల్లి జోనుబండ, రామచంద్రాపురము, రాజేశ్వరపురము, యింద్రాజుపల్లె:— ఈగ్రామములలోని రైతులకూడి పాలేరు ప్రాజెక్టు రైతుసంఘమనుపేరుతో ఒకసంఘమును స్థాపించుటను మేమభినందించుచున్నాము ఈసంఘము యొక్క యుద్దేశ్యములు ప్రభుత్వమువారేర్పరిచియుండు వ్యవసాయశాఖవారి సహాయముతో వ్యవసాయమునకు అనుకూలతరములగు పద్ధతులను దెలిసికొని యవలంబించుటయు, అనుకూలతరములగు పరికరములు నుపయోగించుటయునై యున్నవి. వీరు వ్యవసాయశాఖవారు ప్రకటించు పత్రికారాజమును తెప్పించుటకు నిశ్చయించినారు

ఇటువంటి యుక్తిపుక్తిహీనులు సంఘములవలన రైతులకేగాక ఆసంఘములుండు రాష్ట్రమునకును యెంతోమేలు కలుగగలదు రాజ్యమునకువచ్చు ఆదాయములో ఎక్కువభాగమును రైతే భరించుచున్నాడు. పన్నులలో ఎక్కువభాగము మనదేశములో భూమిశిస్తులవలననే వసూలగుచున్నది. రైతులకు ఆదాయము యెక్కువగానుండినప్పుడే, అతడు ప్రభుత్వమునకు శిస్తులు చెల్లించుటకు దుఃఖింపడు ఇప్పుడు ఇండియాలో నెక్కడచూచినను రైతులుభరించు పన్నులకును వారియాదాయమునకును తారతమ్యము రైతులకు ప్రతికూలముగనున్నది ఇందువల్ల జమీందారీ రైతుసంఘర్షణలు మిక్కుటముగ వ్యాప్తి జెందుచున్నది ఎక్కువఆదాయమును కోరుజమీందారుడు తెలివిగలవాడగుచో మొదట రైతుల దశను చక్కజేసి పిమ్మట యెక్కువశిస్తులనడుగును. అప్పుడా యెక్కువశిస్తు నిచ్చుటకు రైతు ఆలోచింపడు.

మనదేశమందు, ఇప్పటిజమీందారులు గాని ప్రభుత్వములుగాని ఈ సత్యము గ్రహించినటుల కనబడుటలేదు. అందువలననే మనదేశములో రైతు జమీందారులసంఘర్షణలు వ్యాప్తి జెందుచున్నవి. ఈ సత్యమును జమీందారులు గ్రహింపకపోయినను రైతులే మొదట గ్రహించి తమపరిస్థితులను మంచిదశకు దెచ్చుకొనుట యవసరమును గుర్తించి పాలేరు ప్రాజెక్టు రైతుసంఘమును స్థాపించుట ఎంతయు ప్రశంసనీయము. రైతులు స్వయముగా తమ పరిస్థితులను చక్కబరుచుకొనుటకు సంఘముగా చేరవలెనని ప్రశ్నింపవచ్చును. ఇప్పుడు రైతులు దరిద్రులు వారందరొకటిగా చేరిన గాని వారివ్యవసాయ వృత్తిని బాగుచేసికొనుట కవసరమగు ద్రవ్యము లభించదు, చెదిరిన ములగు వృద్ధికారణ సౌకర్యములును లభింపవు. వ్యవసాయమందు "వ్యవహారప్రమాణమును" బెంచి, యంత్రములనుపయోగించి అధికలాభమును పొందగోరినచో, ఇప్పుడు చిట్టిల, ఎవరిభూమియందువారిపద్ధతుల నవలంభించుటవలన అనేకసందర్భములలో నష్టకారియగును, పలువురి భూములుచిన్నవి. పదిమందొకసంఘముగా చేరినప్పుడు ఆభూములైక్యము సిద్ధమగును గనుక, సంఘము ఒక్కవ్యక్తివలెనే వ్యవహార పరిమాణమును లాభకరముగ బెంచవీలగును వ్యవహారప్రమాణమధికమైనపుడు లాభముకూడ ఎక్కువగునను ఆర్థికసూత్రమును నమ్మనివారుండరు ఇట్లు సంఘభావ సహాయముతో రైతు తన శ్రేయస్సును యెక్కువ జేసికొనగల్గుచున్నాడు

రైతు ముడిపదార్థములను ఈ పద్ధతుల మూలమున ఎక్కువ చౌకగాను, చాలా శ్రేష్ఠముగాను ఉత్పత్తి యగల్గును పరిశ్రమలు ముడిపదార్థములపై నాధారపడి యున్నవిగనుక, వ్యవసాయ వృత్తి చక్కబడినపుడు పరిశ్రమలును వృద్ధిజెందును. పరిశ్రమలు వృద్ధిజెందిన వాణిజ్యము చురుకుగనుండి రాష్ట్రమునకెక్కువ యాదాయము చేకూర్చును. ఇట్టుదశవట్టిన రాష్ట్రములయందు ఆదాయపు పన్నువంటి స్థిరమగు ఆదాయము ప్రభుత్వమువారికి లభ్యమగును.

పై విషయములు బట్టి జూచినచో మన రాష్ట్రమున పాలేరు ప్రాజెక్టు రైతు సంఘస్థాపనము భావి భాగ్యోదయ సూచకమని నమ్మవచ్చును. ఈ సంఘము యొక్క వ్యవసాయ వృద్ధ్యుద్దేశ్యములు నిర్విఘ్నముగా సాగగలవని మేమాశించెదము

—

వాట్సను గారి పొరపాటు

—

స్టేట్స్‌మను పత్రికకు సంపాదకులగునర్ ఆల్ఫ్రెడ్ వాట్సనుగారు లండను పోరంక్లబ్బు విందులో నుపన్యసించుచు నిట్లుజెప్పిరి "ఇండియాయొక్క భవిష్యత్తునుగురించి విచారించునపుడు పరిష్కరింపవలసిన కఠినవిషయములలో సర్కారువారికిని పత్రికలకును ఉండదగినసంబంధ మొకటి. భవిష్యత్ప్రభుత్వము శక్తిమంతముగ నుండుటకు ప్రజలయెడల నెట్లువర్తింపవలెనను నది నిజమైనచిక్కు. ఇప్పుడు మొత్తముమీద, భారతీయులవియగు పత్రికలన్నియును ప్రభుత్వమునకు విరుద్ధముగానున్నవి. ఎటువంటి ప్రభుత్వమును స్థాపించినను ప్రభుత్వమువారి చర్యలను వివరించుటకు స్వతంత్రమగు పత్రికనొకదానిని స్థాపింపని యెడల, ఇండియాను సుఖముగా పాలించుట సాధ్యమని యూహింప వీలులేదు ఆపత్రిక ప్రభుత్వము వారిదే యైనచో ప్రయోజనములేదు. వారు ప్రభుత్వము చేయుప్రతిపని యొక్కయు సరియగు ఉద్దేశ్యమును అర్థమును ప్రజలకు విశదముజేయుటకు యిపుడుండు పత్రికలలో పెక్కింటిని మార్చుటకైనను, క్రొత్తవాటిని స్థాపించుటకైనను మార్గమునరయవలెను. ఈ సమస్యను పరిష్కరింపక క్రొత్తదియగు యిండియా పాలన శాసనమును పర్చరచుట వ్యర్థము."

వాట్సనుగారు స్వతంత్రమగు పత్రికయొకటి యవసరమనుచున్నారు. 'స్వతంత్రమగుపత్రిక'యన ప్రభుత్వమువారిపై ఆధారపడనిదని వాట్సనుగారు తలంచినటుల "ఆ పత్రిక ప్రభుత్వమువారిదే యైనచో ప్రయోజనములేదు" అను వాక్యమువలన ఊహింపవలసియున్నది.

ప్రభుత్వము వారిదిగాక వాట్సనుగారూహించు స్వతంత్ర పత్రికయైనను ప్రభుత్వమువారి మాటలతో తప్పమరియే ప్రత్యేకతర విధమున వారి సరియగు యుద్దేశ్యములను విశదముచేయునో దెలియకున్నది. వీలయిన ప్రభుత్వమువారు స్వయముగ జెప్పక యితరులు ప్రభుత్వ చర్యలనుబట్టి ఉద్దేశ్యములనూహింప మొదలిడినచో భిన్నాభిప్రాయములకు తావు కలుగగలదు. అపుడు ఏదినిజముద్దేశ్యమో నిర్ణయించుట యసాధ్యము. కావున ప్రభుత్వమువారి నిజమగు నుద్దేశ్యములు వారి స్వీయ పదములతో దెలుపుట సరియగును. అట్లుయిప్పుడు జరుగుచునే యున్నది ప్రభుత్వమువారు తాము సొంతముగా జెప్పిన మాటలతో ప్రభుత్వచర్యోద్దేశ్యములు యిండియాలోని పత్రికలయందు ప్రకటింపబడుచునే యున్నవి. అందువలన ప్రభుత్వ చర్యలయొక్క సరియగు నుద్దేశ్యములు అర్థమును దెలియుటలేదను కారణముతో యిపుడుండు పత్రికల మార్చుటగాని క్రొత్తపత్రికల స్థాపించుట గాని యనవసరము ఈపరిష్కృతమైన సమస్యను పరిష్కరించేయుమని దలచి ఇండియాకు క్రొత్త రాజ్యాంగచట్టము నివ్వకూడ దనుటకూడ యసంబద్ధప్రలాపము.

స్వతంత్రమునై ప్రభుత్వ చర్యలయొక్క సరియగు ఉద్దేశ్యమును అర్థమును ప్రజలకు విశదము జేయుపత్రికలని ప్రభుత్వచర్యలు యెట్టివైనను వాటికియే సదుద్దేశ్యములను బలవంతముగ నైన యూహించి ఆయూహలను సమర్థించు పత్రికలని వాట్సనుగారి యభిప్రాయము కాబోలు! ఆపత్రికలలో ప్రభుత్వచర్యల సమర్థన దప్పనితరమేమియుండ కూడదనియు వారితలంపై యుండును. అట్టిపత్రికలు బయలు దేరినను, ప్రభుత్వానుకూల ప్రతికూల పక్షములు రెండింటిని దెలుపుపత్రికలు యిప్పుడుండునట్లే యుండవచ్చును గనుక చదువువారు రెండుపక్షములను చూచివారి బుద్ధికి నిజమనితోచుదానిని గ్రహింతురు కాబట్టి ప్రభుత్వ చర్యలకు నిజముగ లేనిసదుద్దేశ్యములను గల్పించి సమర్థనముచేసి ప్రజలను నమ్మింపజేయుట యసాధ్యము.

ప్రభుత్వ సమర్థక పత్రికలె యుండునటుల యిప్పటి పత్రికలను శాసనముతో నిర్బంధించి నప్పుడే నను, యింతకాలము భిన్నాభిప్రాయములను చదివి నిజము గ్రహించుట కలవడిన ప్రజలు అట్టివానిని కొననిష్టపడరు. ఇట్లుతుదకు ప్రజలనందరిని కొనవలెనటుల నిర్బంధించుటెట్లను సమస్యయేర్పడుచున్నది. ప్రజలనందరినిగాని వారిలో ఎక్కువమందినిగాని ధర్మవిరుద్ధమగు రాజశాసనముతో నిర్బంధించుట యసాధ్యమని రాజ్యము లుదయించినది మొదలు నేటివరకు సంపాదితమగు రాజ్యతంత్రానుభవము దెల్పుచున్నది. ఆహా! వాట్సనుగారు బ్రిటిషు ప్రభుత్వమువారికి యెట్టిక్లిష్టసమస్య నిచ్చినారు! దీనికి వాట్సనుగారి పరిష్కారమునేమిటనిన గోరెదము.

—

అమెరికా బయలుదేరుటకు ముందుగా యూరపు విశేషములు దర్శింపగా మాలావ్యా పండితులుగారు భవిష్యద్వ్యవహారములపై సంతోషమును దెల్పిరి ఇంగ్లాండు ఉపసంఘములు యిండియాకు అనుకూలురని తెల్పుటకై ప్రతిచోటను సభల నేర్పరుప వలసినదిగా యిండియాలో మహాజనులకు తంతులిచ్చినట్లు మాలావ్యాగారు జెప్పిరి.

—

పల్లెటూరి ప్రజల నివేదనము

అబ్కారినాజంగారి దౌర

భువనగిరి రైతుల మొర

(స్వకీయ విలేఖరి)

ఈతమొగి, తాటిమట్ట కోయకూడదని యాబ్కారి మహెకమావారి యాక్షేపణకలదు కోసినవారికి జుర్మానాలు విధింపబడుచున్నవి ఈ చెట్లవీ ఎలుకూ వాడుట నేరమైపోయినది ఇట్టి కష్టస్థితిని, భరింపలేక రైతులు యెవరికి చెప్పుకోన వలయునాయని చేతులు పిసుకుకొనుచుండిరి. వారియదృష్టవశముచేత అబ్కారినాజంగారు ఇక్కడికే దౌరవచ్చియుండిరి. రైతులందరు తమకష్టములను వినయపత్రముద్వార నాజంగారికి చైత్ర ౧౩౪౭ ఫ తేదీన తెలియజేసిరి. ఈ పత్రములో, బందోబస్తు ఖానూను ౯౭ వ దఫ ప్రకారము, రైతులకు, ఈతమొగి, తాటిమట్ట, వీచు లగుత్తించి పహాకమువారు 'ఇజాజతు ఇవ్వవచ్చు' నని నివేదించుకొనిరి. రైతులకు మరునాడురమ్మని యాజ్ఞయాయెను. రెండవనాడు రైతులు, కొందరు గౌండ్లవాండ్లతోసహా నాజంగారి సభకువెళ్ళిరి. నాజంగారు ఈతచెట్టుమొగి కోయుటవలన, చెట్టునకు నష్టము కలుగదాయని, గౌండ్లవారిని ప్రశ్నించిరి. చెట్టునకెన్నియో మొగులుండును. కొన్నిటిని, కోయుటచేత చెట్టునకేమాత్రము నష్టముకలుగనేరదని స్పష్టముగ చెప్పిరి. నాజంగారు స్వయముగ పరీక్షించవలయునని కోరికచేత, రైతులతోకూడి సమీపముననున్న ఈతవనమునకు వెళ్ళిరి. ఈతమొగినికోయించి, నారచీర్పించి త్రాడుగకూడ పేనించిరి. పరీక్షుంతయునైనతదుపరి, మూడవనాడు నాజంగారు ఈనార రైతులకు గావ్రిమంతయుకూడ నవసరమే. కనుక దీనివిషయమై ఖానూన్ కమిటీలో ఆలోచించి మీకు తెలుపగలమని రైతులకు నమ్మజెప్పిరి.

పాలేరు, ప్రాజెక్టు రైతుసంఘ స్థాపన

మంద్రాజుపల్లె (ఖమ్మం)

(స్వకీయ విలేఖరి)

అంగీరసనామసం॥ కార్తిక శు॥ ౧౧ గురువారమున సురిదేపల్లి, బోదులబండ, రామచంద్రాపురము, రాజేశ్వరపురము, మద్రాజుపల్లె, రైతుసోదరులు శ్రీ రంగారావుగారి గృహమందు గుమిగూడి వ్యవసాయకులు సరియైన పద్ధతులలో కృషిచేయక చెడిపోవుచున్నారు. కనుక "పాలేరు ప్రాజెక్టు రైతుసంఘమనె పెరుతో స్థాపించి ప్రభుత్వమువారిచె నిర్మాణబడిన వ్యవసాయ" శాఖవారివలన బయలుదేరు పత్రికారాజమును తెప్పించుకొని అనుకూల పరికరములను కొనుచుండవలయునని తీర్మానించుకొని సంఘపరిపాలనకు ఈ క్రిందివారల నెన్నుకొనిరి

శ్రీ॥ కొమరగిరి వెంకటరంగారావుగారు. దేశపాండ్యా జమీందారు. అధ్యక్షులు, నారపరాజు హనుమంతనర్సింహరావు దేశముఖుగారు ఉపాధ్యక్షుడు, మంత్రిప్రగడ వేంకటేశ్వరరావుగారు జమీందారు కార్యదర్శి, కత్రము చినకిష్టారెడ్డి భూస్వామిగారు సహకార్యదర్శి, పెందుర్తి తాతయ్యగారు భూస్వామి కోశాధ్యక్షుడు.

పాలకసభ్యులు

కంకిపాటి వెంకటమట్టపల్లి లక్ష్మీనర్సింహారావు దేశపాండ్యగారు, యెటుకూరు ముకుందయ్యగారు భూస్వామి, తోట వెంకయ్యగారు భూస్వామి, తాటికొండ నారాయణగారు భూస్వామి, తాటికొండ కనకయ్యగారు భూస్వామి, గడిపుడి కోటయ్యగారు భూస్వామి, గడిపుడి రంగయ్యగారు, భూస్వామి, నెల్లూరి వెంకయ్యగారు భూస్వామి, పాలడుగు వెంకటరామయ్యగారు భూస్వామి, శికష్టుపు శివరామయ్యగారు భూస్వామి, నెల్లూరి రామయ్యగారు భూస్వామి, కొండపల్లి వెంకటరంగారావు దేశపాండ్యా గారు భూస్వామి.

అనుమకొండ

ఉస్మానియా కాలేజ డే కార్యక్రమము

మట్టెవాడ హైస్కూలు డే కార్యక్రమము

రాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయ నిర్మాణ పూర్తి

ఉస్మానియా కాలేజిలో యక్స్టెన్షను లెక్చర్లు

(స్వకీయ విలేఖరి)

అనుమకొండ చైత్ర ౨౯:—

ఇచ్చట ఉస్మానియా కాలేజిలో కాలేజ డే ఉత్సవము ఈ దై ౯ ౨౭ వ తారీఖునుండి ౩ దినములు మహోన్నతవైభవముగా నీసంవత్సరముకూడ జరుపుటకు జరుగుగా ప్రయత్నములు జరుగుచున్నవి.

మట్టెవాడలోని ఉన్నతపాఠశాల పక్షమున స్కూలుడే, కూడ మిక్కిలి వైభవముగా జరుపబడగలదని తెలియుచున్నది ఈ సందర్భమున ఉస్మానియా బాలవిద్యార్థి సంఘమువారు ప్రహ్లాదనాటకము ప్రదర్శింతురు దానివలన వచ్చుఆదాయమును మట్టెవాడ ఉన్నతపాఠశాల బీదవిద్యార్థులకొరకు ఏర్పరుపబడిన నిధికినర్పింప ఒకనోటి ప్రకటింప బడినది.

ఉస్మానియా కాలేజిలో జరుగబోవు నేర్పాటులలో మొదటిదినము ఆటల బహుమతులిచ్చుట రెండవనాడు విద్యార్థులచే ప్రదర్శింపబడు ఉద్యాననాటకము, కాలేజ యుపన్యాసకులు బోధకులు కలిసియొక ఎందునందు బాల్గొనుట జరుగును. తెలుగు, ఇంగ్లీషు నాటకములకు గొంతవ్యవధియీయబడినది. ఆయుత్సవములకు అధ్యక్షతవహించుటకు ఫకిరి యార్జంగు గారుకాని, (డైరక్టరు) విద్యాశాఖాధ్యక్షులుగాని పిలువబడుదురు.

రాజరాజ నరేంద్ర ఆంధ్రభాషా నిలయము కట్టడము పూర్తికావచ్చుచున్నది ఇది హైద్రాబాదులోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయపు మందిరముకన్న నెక్కువ వైశాల్యము కలదిగాను రమ్యముగాను నున్నదనుట కేమియు సందేహము లేదు.

ఇంతకుముందు నాల్గుదినముల క్రిందట ఉస్మానియా కాలేజి పక్షమున యునివరిసిటి ఎక్స్టెన్షన్ ఉపన్యాసములు ఆరోగ్యమునకు సంబంధించినవి కళాశాల ఆవరణలో నేర్పాటుచేయబడి మూడుభాషలలో (ఇంగ్లీషు, ఉరుదు, తెలుగు) వినిపింపబడినవి.

జాబులు

అస్పృశ్యులకు దేవాలయ ప్రవేశమును శాస్త్రములు నిషేధింపలేదు

సనాతన వాదులకు సవాలు యను దానికి సవాలు జవాబు

అయ్యలారా!

గోలకొండ సంపుటము ౭ సంచిక ౫౫ పత్రికయందు సైనిక కగల వ్యాసమును జదివితిని. కీవిషయమై నామనస్సునందు నొక సందేహము జనించుటవలన యీ సవాలు జవాబు యను శీర్షికగల వ్యాసము ప్రకటింపబూనినాను. పై సంచికయందు సవాలుజేసినవారు సాధక సిద్ధాంతాసంగుడవారు.

వీరికి నా సవాలు జవాబును జవాబు వ్రాయుటకై ప్రార్థనా పూర్వక వందనము లర్పించుచున్నాను. వీరి సవాలునందలి రెండు ముఖ్యాంశములను విచారింతము. ప్రథమాంశయందు ౧ దొంగలు, ౨ చాండాలురు, ౩ పతితులు, ౪ కుక్కలు, ౫ రజస్వలలు, ౬ సూతకముగలవారు, ౭ జాతాశౌచముగలవారు, ౮ పుల్కసులు, ౯ శ్రౌగుబోతులు, ౧౦ శ్వపచులు, ౧౧ మ్లేంఛులు, ౧౨ భిన్న మతావలంబులు, ౧౩ వేదబాహ్యులు' ౧౪ నాస్తికులు, వీరికి దేవాలయ ప్రవేశార్హతలేదని జెప్పుచున్న శాస్త్రములయందు నేటి నిమ్నవర్గము లవారు పై శాస్త్ర దూషితులలో జేరరు. అందువల్ల వీరికి ప్రవేశార్హత కలదు.

౨ అంశమునందు సనాతనవాదులు నిమ్నవర్గమువారు దేవాలయము లలోనికి వచ్చుటకు ప్రతికూలురుగ నున్నారు ఈక్రిందివారి కెవరికైనను దేవాలయ ప్రవేశమును నిషేధించు వాక్యములను శాస్త్రములలో చూపుడని నేను వారిని సవాలు చేయుచున్నాను:- ౧ పరియాలు, ౨ చెకిలియాలు, ౩ ఇజావ్రాలు ౪ పులియాలు, ౫ మాలలు, ౬ మాదిగలు, ౭ ధేడులు, ౮ చామారులు, ౯ మహారులు, ౧౦ మాంగులు, ౧౧ మేఘులు, మొదలగువారు.

ప్రథమాంశమందు నేటి నిమ్నవర్గమువారు చాండాలి లక్షణములు వీరియందు గలవు జాతి గుణములవల్ల గలుగును పుట్టుకవల్ల గలుగుచున్నది. దీనిని వీరే తమ వ్యాసమునందు "బ్రాహ్మణ స్త్రీకి శూద్రునివలన జన్మించిన బాలుడు చండాలుడు నిషాదునికి శూద్రునివలన పుట్టినవాడు మ్లేచ్చు డనాగరికుడు" చాండాలమ్లేంఛాది జాతులు తల్లిదండ్రుల సాంకర్యమువలన పుట్టుకయందే గలుగుచున్నవి యని దీనిభావము. పుట్టినతరువాత తనజాతికి దగిన లక్షణములు గలవాడైయుండును. వీనికి స్వజాతి స్త్రీయందు జనించినవాడు స్వజాతీయుడే. ప్రతవఘుడు గూడా సాంకర్యముకల్లనే పుట్టి సంకరుడు గావలయునని నియమములేదు సంకరునికి బుట్టినవాడు సంకరుడె రాసభిని భోగించిన గుఱ్ఱమువలన ఖచరయను జాతి జనించును. అందుకనియే శాస్త్రకారులు ,,సవర్ణేభ్యః సవర్ణాసుజాయంతే వాసజాతయః'' యని జెప్పియున్నారు ఇప్పటి నిమ్నవర్గము వారియందు ,చాండాలశ్వపచానాంతు బహిర్గ్రామాత్ప్రతిశ్రయః అపపాత్రాశ్చకర్తవ్య'' యను మనుస్మృతి ననుసరించి గ్రామ బహిర్భాగవాసాది లక్షణములవల్ల వీరే చాండాలురని పెద్దలు చెప్పినను వీరు చాండాలురు గాని యెడల ఛాండాలురనువారు నిప్పుడ నెక్కడనున్నారు వారి నామము లిప్పుడెవియున్నవి వారిధర్మము లేవి, వారిని జను లేమని బిలుచుచున్నారు. వారివ్వారు వారినామము స్పష్టముగా శాస్త్రవచనముల నుదహరించవలయునని కోరుచు సమా జీసలకును, సాధక సిద్ధాంతానంసుల వారికిని నాసవాలు

ఇక రెండవహంశము విచారింతము. మాలమాదిగలను శబ్దములు తెలుగు మొదలగు ప్రాకృత శబ్దములు శాస్త్రములు సంస్కృతములు శాస్త్రములయందీ నామముగల చాండాల పుల్కసాది శబ్దములె జెప్పుదురుగాని మాలమాదిగలను శబ్దము లెట్లు జెప్పుదురు ఇట్టిచాండాల పుల్కసాదులకు దేవాలయ ప్రవేశార్హతలేదని వ్యాసకర్తలే వొప్పుకున్నారు గావున ప్రమాణములను జూపింపుట యునావస్యకము.

పైసవాలు జవాబువచ్చిన తరువాత యీ వ్యాసమును గురించి విపులముగా వ్రాయుపలయునని దలచినాను అంతవరకు పాఠకులు క్షమించుదురుగాక యని ప్రార్థిస్తు వ్యాసమును విస్తరణ చేసే విరమించుచున్నాను ఇట్లు

నాతురి రాఘువేంద్రాచార్యులు
తాలూకా కొడంగల్ జి గుల్బర్గా

టప్పాకాన

కొణిజర్ల

మాగ్రామమునకు ప్రస్తుతము రెండు గోలకొండపత్రికలు వొక ఆంధ్రపత్రిక తెప్పించుచున్నారు మరియు యిచ్చట, పాఠశాల, పోలీసుఠాణ, జంగ్లాతు చౌకీ, ఉత్తీర్ణముస్తాజర్లు, వర్తకులు మొదలగువారలు గలరు గ్రామముయొక్క గృహసంఖ్య మూడునూర్లకు పైగా గలదు మాకు పోస్టు సమీపమున లేనందున, మావుత్తరములు, వీ పీ లు మనియార్డర్లు మొదలగునవి సమయమునకు అందక చాల యిబ్బంది జరుగుచున్నది. ఈగ్రామం, ఖమ్మంమెట్టునుంచి అశ్వారావుపేటకు పోవు రోడ్డుకు సమీపమున వున్నది. ప్రస్తుతము మోటారుసర్వీసుపై, ఖమ్మంమెట్టునుంచి, మాగ్రామంమీదుగా, వైరా కల్లూరు-అశ్వారావుపేట-మొదలగుచోట్లకు టప్పా పోవుచున్నది యిట్టిగ్రామంలో పోస్టాఫీసు యేర్పాటు చేసినచో, సర్కారా ఆవసరం లేకుండా మనిషితో పని వెరవెరగలదు కావున టప్పా శాఖోన్నతాధికారులు దయవలంచి ఈగ్రామమున నొక టప్పాఖాన మంజూరీ చేసెదరని నమ్ముచున్నాము.

ఇట్లు
శ్రీనాథుని రంగారావు
శ్రీనాథుని సత్యనారాయణరావు

నేతపరిశ్రమనుకాపాడుట

టారిఫుబోర్డువారి సిఫారస్సు

డాక్టరు మాతేగాగారు అధ్యక్షులుగానుండి నటారిఫుబోర్డువారు నేతపరిశ్రమకు రక్షణయొసగుటకు ఏకగ్రీవముగా శిఫారసు చేసినారని తెలియుచున్నది.

అసెంబ్లీ ఆర్డినెన్సుబిల్లు

అసెంబ్లీలో నవంబరు ౨౧వ తేదినాడు ఆర్డినెన్సు బిల్లులో పబ్లిక్కుసర్వెంటు అనుమాటయొక్క అర్థములో సైనికులను నావికులను వైమానికులను జేర్చుటకు ప్రతిపాదింపబడిన సవరణ అంగీకరింపబడెను.

ఐరావతము

" దానిని, చంపవలదు "

అది యెక్కడ?

తివేంద్రము; నవంబరు, ౨౯:—

తిరువాన్కూరు సంస్థానమందు అటవీసంరక్షణాధికారికి తెల్లయేనుగ యొకటికనబడినదని సంగతితెలిసెను. అవాన్తను అయధికారి ప్రభుత్వమువారికి తెలియజేసెను. ప్రభుత్వమువారు అటవీశాఖోద్యోగులకు "దానిని చంపవలదు" అని ఉత్తరవులనిచ్చిరి.

త్రివేంద్రపుజంతుశాల సూపరింటెండెంటు ఎప్పుడు కనబడినజాతియొకటి దొరకినదని సంతోషించుచున్నాడు. ఈలోగా అటువంటి తెల్లయేనగ యెక్కడనైన యున్నదాయని వెదకుచున్నారు.

(ఆ. ప్రె.)

కాలమాన నివేదిక

౧౩౪౭ ఫ. ద్వైరా వ తేదీతో అంత్యమగువారము

ముఖ్యవిషయములు

శీతోష్ణస్థితి.—ఈవారమంతయు కొంచెము హెచ్చుతగ్గుగా వర్షము సామాన్యముగా కురిసెను. రాయచూరులో కొన్నిభాగములందు ఎక్కువగా కురిసెను. ఇతరములగు చోట్ల తక్కువకు మధ్యస్థమునకు మధ్యయుండెను. మొత్తముమీద రాష్ట్రమునందంతయు సరాసరి ౦.౮౧ ఇంచులు కురిసెను. తెలంగాణాలోకన్న మరత్వాడాలోకొంచెమువంచిగా వర్షములుండెను. కుష్టగిలో౫.౬౨ఇంచులునింభ్నాగులో౪.౮౭ఇంచులు కురిసెను ఇవే అన్నిటికన్న హెచ్చుగు మొత్తములు.

పైరులు:—బీదరు నిజామాబాదులలో కొన్ని చోట్ల చెరకుపైరు బాగున్నది. ఖరీఫు కోతయందున్నది. రాయచూరు గుల్బర్గాలలో కొన్నితావులందు సమస్య కురిసిన విపరీత వర్షములచే దానికి కొంచెము బాధకలిగినది. ఆబీకోత జరుగుచున్నది మెదకు నిజామాబాదు భాగములలో వర్షము చాలనందువలన ఆబీపంట పితిహీనమగునని తోచుచున్నది కరీంనగరులో కొద్దిచోట్లలో కూడ నీరు చాలకపోవుటచేతను తెగులుచేతను ఆబీపంట హీనముగా వచ్చునని తోచుచున్నది. రాబీ వితుట పూర్తియైనది. తృప్తికరముగా పెరుగుచున్నది గుల్బర్గాలోకొలదిచోట్లలో వర్షమువలనను, కరీంనగరులోకొన్ని చోట్ల తెగులువలనను దానికి నష్టము కలిగినది.

వ్యవసాయసామగి:—నీరున్ను, పశువుల మేతయు వలసినంత దొరకుచున్నది. ఔరంగాబాదు, పర్భణి, నాందేడు, మెదకు, మహబూబు నగరులలో అచ్చటచ్చట పశువుల వ్యాధి ప్రబలియున్నది

ధాన్యములధరలు.—

గోధుమలు	౧హాలిసా సాయకు	౮౹	శేర్లు
బియ్యము	,,	౮	,,
జొన్నలు	,,	౧౫౹	,,

పోయిన వారమందు సరాసరి

గోధుమలు	౧ హాలీరూపాయకు	౮౹	శేర్లు
బియ్యము	,,	౮	,,
జొన్నలు	,,	[illegible]	,,


పోయిన సంవత్సర మిదే వారమందు సరాసరి

గోధుమలు	౧ హాలీరూపాయకు	[illegible]	,,
బియ్యము	,,	౬౹	,,
జొన్నలు	,,	౨౦౹	,,

యడ్సు వస్త్రములను

ప్రతివాడును ఎందుకు

అంతగా ప్రశంసించుచున్నాడు?



కోటుగుడ్డలు.

అన్నిరకముల సరకులు. పలువిధములరంగులు, మాదిరీలు. చాలకాలము పనిచేయును. అవి చక్కగాసరిపోవును. హాయిగానుండును. ఈ కినము [illegible] ను. అనేకరకపుమాటింగులను గజము ౧కి ౧౧ అ. మొదలుకొని అమ్ముచున్నాము. అయినను మేము గ ౧కి ౧౧ అణాలకేయిచ్చుచున్నాము.




చీరెగుడ్డలు

పట్టువలెకనబడునట్లు చేయబడిన వాయిలుకొత్తవిన్యాసములు [illegible] నములు తీర్చియున్నవి. గజము ౧కి ౧౦ అ. [illegible] మొదలుకొనిగలవు. ఇంకను ఇట్టిసాటిలేనిసరుకులను అనేకములైన అలంకారవస్తువులు. ఇంతకంటె తక్కువధరలను ఇక్కడెదొరకగలవు.

తువాలులు.

రమ్యమైన రంగులు టర్కిషు టవలింగ్. గజ ౧కి రూ ౧-౬-౬ మొదలుకొని గలవు. చెనిల్లి అంచులుగల తువాలు ౧కి ౨-౨-౬ తెల్లహాక బ్యాక్ టవలుడజను ౧కి ౩-౧-౬



ఎందుకనగా హైదరాబాదులో దొరకు వాటిలో చాలా శ్రేష్ఠమైనవి. అవి అన్నియు చాలా నాణ్యమైనవి. వాటికంటె క్రొత్తరకములు నమూనాలు లేవు

ఎందుకనగా వాటిలో అనేక తరగతులున్నవి. చేతిగుడ్డ మొదలుకొని కోటుగుడ్డలవరకు అన్నియు ఉన్నవి; నాజూకైన వాయిలులు, క్రొత్తవి, [illegible] అద్భుతమైన చిత్రములుదిద్దినవి; ఆకర్షించు మధ్యాహ్నపుటీగుడ్డలు; రమ్యమైన అంచులుగల్గి చాలా కాలముండునట్టి కప్పుకొను గుడ్డలు; అన్నిటికంటె క్రొత్తమాదిరిలో ఛాయయు చిత్రములునుగల షర్టుగుడ్డలు, ఇంకను ఇతరములైనవియు ఉన్నవి.

ఎందుకనగా వాటి ధరలు తక్కువ మేలురకము కాని దానిని అమ్మనేరము; అంతగా వింత గొల్పునంత తక్కువధరలకు కారణమేమనగా ఆ సరకులు యంత్రశాలల వద్దనుండి నేరుగా నీ వద్దకు వచ్చుచున్నవి. ఇందువలన మధ్యస్థుల లాభము పోయి నీకులాభము కలుగుచున్నది.


ఇక్కడ మీ కవసరమగు కొన్న ప్రసిద్ధమైన విలువగలవాటిలో కొన్నియున్నవి.

(క్రింద వేసియుండు ధరలు హాలీ సిక్కా)



కప్పుకొను గుడ్డలు

అసమానమైన రకము. చిరముగానుండును. [illegible] జతల్పు ౧కి ౧౧ అ. మొదలు [illegible] జతల్పు ౧కి [illegible] జతల్పు ౧కి [illegible] ఆ. ఉ మైలు



షర్టు గుడ్డలు

క్రొత్త రకములలో అందమైన సరకు నీకెటువంటిది కావలెనో అటువంటిది దొరకును. గజము ౧కి ౯ అ. మొదలు నుండి ఇటువంటివెల మరియెక్కడను దొరకదు.

EDSU Fabrics

యడ్సువస్త్రములు అల్లాఉద్దీన్సుబిల్డింగ్, పత్థరుగట్టి, హైదరాబాద్.

స్వరాజ్యాందోళన పరిస్థితులు

బొంబాయిలో నవంబరులో పికెటింగు చేసినందులకు శ్రీయుత లక్ష్మీదాసు రతిసీగారికి ౧ సంవత్సరము కఠినశిక్ష ౩౦౦ రూపాయలు జరిమాన విధింపబడెను. పికెటింగు చేసినందుకై ఒక అంధునికి ౬ నెలల కఠినశిక్షయు కాంగ్రెసు బులెటినుల నమ్మినందుకు ఒక వాలంటీరుకు ౬ నెలల కఠినశిక్షయు ౫౦ రూపాయలు జరిమానాయు విధింపబడెను.

కరాచి అదిషనల్ సిటీ మేజిస్ట్రేటు కోర్టులో అక్రమముగ కాంగ్రెసు బులెటినులను విక్రయించినందుకు ఒక కాంగ్రెసువానికి ౬ నెలల శిక్ష విధింపబడెను.

కలకత్తా మున్సిపల్ సభలో [illegible] ప్రకారము ఉత్తరువు చేయబడెను. కాంగ్రెసు పోస్టరు ప్రచారమునకై కాంగ్రెసు ప్రముఖుడగు [illegible] అరెస్టు చేయబడెను.

శాసనోల్లంఘనోద్యమమునకు సహాయము చేయరాదని [illegible] నోటీసు పంపబడెను.

[illegible] ప్రమాణిక్ గారికి నవంబరు ౧౫ వ తేదివాడు [illegible] ఉత్తరువు చేయబడెను. [illegible] పోలీసు ఉద్యోగియగుటచే [illegible] ఉత్తరువులయ్యెను [illegible] బెంగాలు [illegible] ౧౫ వ తేదివాడు అరెస్టు చేసిరి.

అహమ్మదాబాదు నగరమందున్న కాంగ్రెసు [illegible] నుండి సుమారు ౬ గురు వాలంటీర్లను పోలీసువారు అరెస్టు చేసిరి. ఒక స్త్రీ గూడ వారిలో గలదు. అరెస్టు అయిన వారినుండి పోలీసువారు [illegible] కొన్నిటిని [illegible] గాంధి [illegible] స్వదేశీ [illegible] లో జాబులు [illegible] యుండెను.

బొంబాయి సి. ఐ. డి. పోలీసువారు [illegible] ౨౦ మంది వాలంటీర్లను అరెస్టు చేసిరి. [illegible] వాలంటీర్ల [illegible] ౧౫ వ తేదివాడు [illegible] అరెస్టు చేయబడిరి.

[illegible] కస్తూరిరంగ [illegible] గారికి [illegible] ప్రభుత్వ [illegible] పోలీసువారికి [illegible] ఉత్తరువివ్వబడినది.

[illegible] హత్యాప్రయత్న సందర్భమున [illegible] ౧౦ మంది అరెస్టు చేయబడిరి. వీరిలో ఒక్కడును [illegible] గుర్తింపలేదు.

నవంబరు ౧౫ వ తేదివాడు [illegible] పోలీసు [illegible] విడిచి [illegible].

[illegible] మురారీమోహన [illegible] గారి [illegible] విధింపబడిన [illegible] పోలీసు [illegible] ౫ రూపాయలు [illegible] మేజిస్ట్రేటు [illegible] సిపాయిలతో వచ్చి ౧౦౦౦ రూపాయల సామాను జప్తుచేసెను.

[illegible] పికెటింగు చేయుచుండగా [illegible] కాంగ్రెసువారు అరెస్టు చేయబడి [illegible] విడుదల చేయబడిరి.

[illegible] ౧౫ వ [illegible] పూనిరి.

[illegible] కాంగ్రెసు [illegible] వాలంటీర్లలో [illegible] ౬ నెలలు, [illegible] శిక్షింపబడెను.

అఖిలభారత కాంగ్రెసు కార్యాలయముతో సంబంధ [illegible] తివారిగారిని అరెస్టుచేసి [illegible] మెహరోత్రాగారి అరెస్టుచేయబడి [illegible]

[illegible] పికెటింగు చేసినందు [illegible] ౬ నెలల శిక్ష విధింపబడెను [illegible] స్త్రీలు [illegible]

[illegible] మేజిస్ట్రేటు [illegible] వాలంటీర్లు [illegible]

[illegible]

[illegible] నవంబరు ౩౦ వ తేదివాడు బొంబాయిలో పోలీసులు [illegible] ౩ గురిని అరెస్టుచేసి ౩౦౦ రూపాయలు [illegible]

[illegible] కాంగ్రెసు [illegible] పోటాలు [illegible]

చిట్టగాంగు హిందువులపై ప్రభుత్వమువారు విధించిన ౧౦౦౦౦ రూపాయల జరిమానాను తీసివేయించుటకై [illegible] బెంగాలు [illegible] చిట్టగాంగు [illegible] నవంబరు ౨౫ వ తేదినుండి [illegible] బెంగాలులో [illegible] పోలీసువారు ఒక బంగాళీయువకునిచే కాల్చబడెను. యువకుడు పట్టుబడెను.

గాంధి ఆశ్రమవాసులు [illegible] అరెస్టుచేయబడినవారు [illegible] తేదీవరకు [illegible]

అస్పృశ్యతా నివారణ ప్రచారము

[illegible] జిల్లాలోనేవున్న [illegible] సంస్థానాధీశులు [illegible] ప్రజలకు [illegible] ఒక విచారణ సంఘమును [illegible] ప్రభుత్వమునకు [illegible]

[illegible]

బెంగళూరు [illegible] శ్రీ [illegible]

[illegible]

[illegible]

[illegible] హిందూ [illegible] ప్రవేశము [illegible] అస్పృశ్యతా నివారణము [illegible]

[illegible] దేవాలయ ప్రవేశము [illegible]

[illegible] అస్పృశ్యతా నివారణ [illegible] శ్రీ కే. [illegible] దేవాలయ [illegible]

[illegible] ప్రవేశము [illegible] ప్రార్థించెను.

[illegible] గ్రామములో హింద [illegible] హరిజనులు [illegible]

[illegible] మలబారు జిల్లాలో [illegible] దేవాలయములలో [illegible]

ఒంగోలు మునిసిపలు [illegible] అస్పృశ్యతానివారణమునుగూర్చి [illegible]

[illegible] అస్పృశ్యతానివారణ ప్రచారము [illegible] అస్పృశ్యులకు ప్రవేశము [illegible] మహాత్ముని [illegible] సత్యాగ్రహ [illegible]

సోఫియాలో పెద్దసంఘర్షణము

పోలీసులు తుపాకులను సన్నీలను ప్రయోగించుట

సోఫియా, నవంబరు ౨౮:—

సోఫియాలో న్యూవిల్లీసంధిని దూషించుటకై ఒకసభజరిగెను. ఆర్చిబిషపుగారు ప్రారంభించిరి. ఈసంధి బల్గేరియాకును తత్సమీప దేశములకును మధ్యశాంతిని స్థాపించుటకుద్దేశింపబడెను. ఈసంధిని రద్దుచేయుమని ఒకజాతీయసంఘము నానాజాతిసమితిని గోరియుండెను. ఈసంధికి ముఖ్యకారకులని బల్గరీయులుదలచు జుగోస్లేవియా మొదలగు సమీపదేశములను నిందించు ఉపన్యాసము లీయబడెను. ఈ ఉపన్యాసములు అన్నిచోట్ల వ్యాపించుటకు బ్రాడుకాస్టులేర్పరుపబడెను.

ఆసభజరుగునప్పుడు ఉద్రేకము చెలరేగినందున పోలీసులతో నాల్గువేల జాతీయవాదులకు సంఘర్షణకలిగెను. పోలీసులు గుంపుపై తుపాకులతో కాల్చి సన్నీల నుపయోగించిరి. చాలామందికి గాయములయ్యెను.

STAMP

Printed and published by G. Rama Krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K Balakrishna Reddy.